## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 154

# ఈ క్రొత్త జన్మను సమీపించుటకు నీవు ఒక ప్రక్రియ గుండా వెళ్ళాలి.

## (To approach This new Birth You have to go through a Process)

1 పేతురు 1:22-23, "మీరు క్షయ బీజమునుండి గాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయ బీజమునుండి పుట్టింపబడిన వారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులగుట చేత, మీ మనస్సులను పవిత్ర పర్చుకొనినవారై యుండి, యొకనినొకడు హృదయ పూర్వకముగాను మిక్కుటముగాను ప్రేమించుడి". దీనిని గూర్చి దేవుని యొక్క ప్రవక్త ఏమి చెప్పాడో విందాము:

ఇది చనిపోవుచున్న శరీరములో ఒక చనిపోవుచున్న ఆత్మయైయున్నది; కాని ఇప్పుడు, ఒకేసారి నీవు రెండు శరీరములను కలిగియుండ లేవు. అయిన ఒకే సారి నీవు రెండు స్వభావములను కలిగియుండగలవు. ఇప్పుడు, ప్రభువు యొక్క ఆత్మ స్వభావము... నీవు తిరిగి జన్మించియున్నప్పుడు, నీవు భౌతికముగా జన్మించలేదు, ఒక చిన్న బిడ్డ యున్నట్లుగాబీ కాని ఏమి సంభవించింది. ఆత్మ సంభంధమైన జన్మ నీలోనికి వచ్చింది. దేవుని యొక్క ఆత్మసంభంధమైన జన్మ నీలోనికి ఎదుగుచుండగా, అక్కడ ఒక భౌతికమైన లేక ఒక పరలోకపు శరీరము "ఆత్మను స్వీకరించుటకు ఎదుగుచున్నది. మరియు జీవము ఈ దేహమును విడిచినపుడు, అది 12 దేహము లోనికి వెళుతుంది. ఈ దేహము భూమికి హాజరుపర్చబడినపుడు, ఈ దేహమలోనుండి ఆత్మ బయటకు వెళ్ళినపుడు, అక్కడ ఒక దేహము కనిపెట్టుచున్నది. "భూమి మీద మన గుడారమైన యీనివాసము శిధిలమై పోయినను, మన కొరకు మరొకటి కనిపెట్టుచున్నది". (2 కొరింధీ 5:1). చూడండి? అది అంతే, ప్రజలయొక్క ఆత్మసంభంధమైన శరీరము. (1).

అప్పుడు, దేవుని యొక్క వాక్యమే పక్షి రాజు యొక్క ఆహారమైయున్నదని నీవు గుర్తించిన తరువాత, అప్పుడు నీవు ఇతర వాటిని విడిచిపెట్టి యున్నావు.

నీవు సజీవుడైన దేవుని యొక్క పోలికలోనికి నిర్మించబడియున్నావు. నీవు నీ యొక్క వాక్య శరీరమునుండి వినియున్నావు. “ఈ భూ సంభంధమైన గుడారము శిథిలమైపోయినను మనకొరకు మరొకటి కనిపెట్టుచున్నది”. ఇప్పుడు, మనిషి యొక్క ఆత్మ, అతని శరీరము కాదు. అది అతని ఆత్మ యైయున్నది.

చూడండి? మరియు ఆత్మ, నీ మనస్సు యొక్క స్వభావమైయున్నది. “మనము మృతి “చెందియున్నాము”, అని అతడు చెప్పినపుడు, లేఖనము దానిని మనకు తేటగా చెపుతుంది. “ఏలయనగా మీరు మృతిపొందితిరి. మరియు మీజీవము క్రీస్తుతో కూడా దేవుని యందు దాచబడియున్నది. పరిశుద్ధాత్మ ద్వారా అక్కడ ముద్రించబడి యున్నది (కొలస్సీ 3:1-3), ఇప్పుడు నీ శరీరము చనిపోలేదు; నీ మనస్సు చనిపోయి యున్నది. నీ మనస్సు స్వభావము చనిపోయి యున్నది. చూడండి, స్వభావము అది ఆత్మయైయున్నది నీవు తిరిగి జన్మించినట్లైతే, నీ ఆత్మ యొక్క స్వభావము దేవుడై యున్నాడు. అలాగుకొని యెడల అది లోకసంభంధమైనది. ప్రారంభించబడిన ఏదైనను అంతము కలిగియున్నది. కాబట్టి నీవు నిత్యజీవమును కలిగియుండు ఒకే మార్గము, ఎన్నడూ చనిపోని జీవమును కలిగియుండుట. నీవు జన్మించినప్పుడు అప్పుడు నీజీవితము ప్రారంభమైనది. దేవుడు నీ నాసికా రంధ్రములలో జీవాత్మను ఊదినపుడు, నీవు జీవించే ఆత్మగా మారావు, అలాగైతే అప్పుడు నీవు ప్రారంభమైనావు (అది 2:7) కాని, అక్కడ యున్న ఆత్మ, చూడండి, ఆ ఆత్మ మీదనే దేవుడు పనిచేయుచున్నాడు. చూడండి. ఆ మనస్సు, ఆ స్వభావము, ఆయనతో సమ్మతించునట్లుగా, ఆయన కొరకు మాత్రమే దానిని పొందినపుడు, లోక ప్రేమ చనిపోతుంది, మరియు లోక కార్యములు చనిపోయియున్నవి. చూడండి? కారణము, “నీవు లోకమును కాని లోకములో యున్నవాటిని గాని ప్రేమించినట్లైతే, దేవుని ప్రేమ కనీసము నీలో యుండదు”. (1యోహాను 2:15-16). చూడండి? ఒక మనిషి తప్పక తిరిగి జన్మించాలి. కాబట్టి ఈ స్వభావము చనిపోవాలి, మరియు దేవుని యొక్క స్వభావము నీలోనికి వచ్చి జీవిస్తుంది. దేవుడు ఒక్కడు మాత్రమే ఎన్నడూ ప్రారంభము మరియు అంతము లేని వాడైయున్నాడు.

అందుచేతనే మనము ఆయన నామములోనికి బాప్తిస్మము పొందియున్నాము (అపొ.కా.2:36-39), మనము ఆయన నామములో ముందుకు వచ్చునట్లుగా,

ఆయన మరణములో, "ఆయన పునరుత్థానములో, మనము తిరిగి లేస్తూ, మనము నూతన జీవమును కలిగియున్నామని, "మన ప్రాచీన పురుషుడు చనిపోయి యున్నాడని మనము సాక్ష్యమిచ్చుచున్నాము" (రోమా 6:1-11). ఆ ప్రాచీన స్వభావమును మనము సమాధిచేసిచున్నాము. చూడండి. ఆ మొదటి స్వభావము గతించిపోయినది, మరియు ఇప్పుడు మనము ఆయన స్వభావమైయున్నాము (2 పేతురు 1:3-7). ఆయన మనలో జీవిస్తాడు, మరియు మనము మన ఇష్టమును చేయము. మనము ఆయన ఇష్టమును చేస్తాము. మనము మన సొంత తలంపులను తలంచము. మనస్సు, తలంచునది మనస్సే. క్రీస్తుయేసులో యున్న మనస్సు ప్రతి విశ్వాసిలో యుంటుంది (ఫిలిప్పీ 2:5). చూడండి, అక్కడ ఆత్మయున్నది, దానిని గూర్చియే మనము మాట్లాడుచున్నాము. ఇప్పుడు, 'ఆ భాగమునే నేను తలంచు చున్నాను, అది మనలో లోపల యున్నది, అదే ఆత్మ. (3)

ఈ జీవితములో నీవు యున్నంతకాలము, నీవు గ్రుచ్చుకొంటునట్లు శరీర స్వభావమును కలిగియుంటావు. నీవు జీవించినంత కాలము అది నిన్ను భాధిస్తుంది; కాని నీ అంతరంగములో, నీవు తిరిగి జన్మించి యున్నావు. (యోహాను 3:3-8), మరియు నీవు పైకి లేపబడినపుడు, నీవు క్రీస్తుయొక్క స్వారూప్యములో యుంటావు, మరియు పాపమంతయూ నీ నుండి వెళ్ళిపోయియున్నది (1కొరింథీ 15:47-49), చూడండి? అదే విషయము. (1)

బాగున్నది. ఆ మార్గములోనే సాతానుడు చేస్తాడు. మనలను వాడు సమస్తము నొద్దకు క్రిందికి తెచ్చి, దానిని ఎంతో ప్రియమైనదిగా చూపించి, మరియు దానిలోనికి వెళ్ళి, దేవుని యొక్క వాక్య మంతటితో దరిదాపుగా సమ్మతిస్తాడు. అయితే వాడు దేవుని యొక్క వాక్యమునంతా ఎ తీసుకొనడు. అదే మనము తప్పక చేయవలసి యున్నది. దేవుని వాక్యమునంతా తీసుకొనవలసి యున్నది. వాడంటారు, "నూతన జన్మ అను అలాటి ఒక కార్యము అక్కడ ఉన్నదని నేను నమ్ముతాను. కాని నేను దానిని గూర్చి ఆలోచించేదేమిటంటే, అది ఒక మానసిక మార్పుయై యున్నది".

కాని అది ఒక మానసిక మార్పుకాదు; అది ఒక నూతన సృష్టియై యున్నది (కొరింథీ 5:17). సంఘమునకు ముఖ తర్పీదు అవసరము లేదు. దానికి మార్పు

అవసరమై యున్నది. అది ఒక నూతన సృష్టిగా మారుఅవసరత యున్నది (గలతీ 6:15-16). అవిశ్వాసము నిన్ను ఒక ప్రక్కకు నెట్టుతుంది. వారిలో అనేకమంది అంటారు, "బాగుంది, ఇప్పుడు నేను దానిని నమ్ముతాను..... మా స్థలములో మేము పరిశుద్ధాత్మను నమ్ముతాము, కాని మేము దేవుని నమ్మినప్పుడే మేము పరిశు ద్ధాత్మను పొందుతాము". ఇప్పుడు అది ఎంత దగ్గరగాయున్నదో (మీరు చూడండి? (4)

అలాగైతే క్రొత్త జన్మ అనగా ఏమిటి? అది యేసుక్రీస్తు నీకు వ్యక్తి గతముగా ఇచ్చు ప్రత్యక్షతయైయున్నది. ఆమెన్! చూడండి? నీవు ఒక సంఘములో చేరినందు వల్ల కాదు, నీవు. కరచాలనము చేసినందు వల్ల కాదు, ఏదో భిన్నమైన దానిని నీవు చేసినందువల్ల, కాదు, నీవు ఒక సిద్ధాంతమును వల్లించినందు వల్ల కాదు, నీవు ఒక ఆజ్ఞల పట్టీ ద్వారా జీవిస్తావని వాగ్దానం. చేసినందు వల్ల కాదు. కాని క్రీస్తు, బైబిలు, ఆయన నీకు బయలుపర్చబడిన వాక్యమైయున్నాడు. మరియు ఏమి సంభవించి నప్పటికి లెక్కకాదు, అది క్రీస్తుయై యున్నాడు, పాస్టరు, యాజమాని ఎవరు ఏమి చెప్పినప్పటికిని లెక్కకాదు. అది నీలోయున్న క్రీస్తైయున్నాడు. సంఘము దేనిమీద నిర్మించబడియున్నదో, అదే ఆ ప్రత్యక్షతమై యున్నది. (మత్తయి 16:13-20). (5)

ఇప్పుడు, ఈ జన్మను సమీపించుటకు, దానికి ఒక విధానమున్నది. మరియు ఈ జన్మను సమీపించుటకు, సరిగ్గా జీవించుచున్న దేనివలెనైనను నీవు ఒక ప్రక్రియ గుండా వెళ్ళాలి. ఏదైనను తిరిగి జీవించునది మొదటగా తప్పక చనిపోవలసియున్నది. నీవు నీ పాత ఆత్మను ఉంచలేవు, నీ పాత అలవాట్లను ఉంచలేవు. నీ పాత తలంపులను ఉంచలేవు, నీవు తప్పక చనిపోవాలి. (యోహాను 12:24) ఆయన చనిపోయినట్లుగానే నీవును తప్పక చనిపోవాలి. హేబేలు తన గొర్రె పిల్లతో చనిపోయినట్లుగా, నీవు తప్పక చనిపోవాలి, నీవు తప్పక నీ గొర్రెపిల్లతో చనిపోవాలి. నీవు తప్పక చనిపోవాలి, ఆయన ఆలోచనలోనికి జన్మించునట్లు నీ సొంత ఆలోచనకు చనిపోవాలి. క్రీస్తులో యున్న మనస్సు మీలోను యుండినయెడల నీవు తప్పక ఆయన తలంపులను తలంచవలసియున్నది.

ఇప్పుడు, గుర్తుంచుకోండి, యేసుక్రీస్తు వారు ఆయన మొదటి సిద్ధాంతము ప్రతి మనిషికి దీనిని చెప్పుచున్నాడని నేను నమ్ముతాను. “ఒక మనిషి నీటి మూలంగా జన్మించితేనే (అదివాక్యమై యున్నది. వాక్యజలముల ద్వారా కడగబడుట, పరిశుద్ధాత్ముడు దేవుని వాక్యమును ఋజువు చేస్తున్నాడు). అతడు దేవుని యొక్క రాజ్యమును చూడలేదు” (యోహాను 3:1-8). “ నీవు దానిని నమ్ముచున్నావా? చూడండి? నీటి మూలముగా, వాక్యజలముల ద్వారా శుద్ధిచేయబడుట, వాక్యము మరియు సత్యము, ఆయన సత్యమైయున్నాడు. నీరే అత్మమైయున్నది, వాక్యమును ఋజువు చేయుటకు, ఆత్మవాక్యముతో వచ్చుచున్నది. నాలో దేవుని జీవింపచేయు చున్నది... చూడండి? అది సంభవించు వరకు మనము దేవునియొక్క రాజ్యమును అర్ధము చేసికొనలేము, తరువాత అది సంభవించుట ప్రారంభించియున్నప్పుడు, ఆప్రకారము వాక్యమును మనలో చూస్తాము, నీటి మూలముగా మరియు ఆత్మమూలముగా జన్మించియున్నాడు. దానికై అది ప్రత్యక్షపర్చుకొనుచున్నది, దేవుని వాక్యము నుండి నన్ను దూరముగా తీసికొని పోవుటలేదుబీ ఆత్మ యెల్లప్పుడు వాక్యములోనికి నడిపిస్తుంది. మరియు వాక్యము నాలో జీవించుచున్నది. నీ జీవితములో దేవుని ప్రత్యక్షపర్చుచున్నది, అంతవరకు, నీవు దేవుని రాజ్యమును ఎన్నడూ అర్ధము చేసికొనలేవు మరియు దేవుని యొక్క రాజ్యములో ఎంతమాత్రము ప్రవేశింపలేవు.

“ ఇంతకు మునుపే నేను చెప్పియున్నట్లుగా, ఒక జన్మ గంధరగోళమై యున్నది. అది ఎక్కడమైనను నేను లెక్కచెయ్యను. అది ధాన్యపు కొట్టులోనైనా, అది ఒక గంధరగోళమై యున్నది. అది ఒక గృహములోనైనా గంధరగోళమై యున్నది. అది ఒక కెంపురంగులో యున్న హాస్పిటల్లోనైనా, అలంకరించబడిన ఒక గదిలోనైనా, అది ఒక గంధరగోళమై యున్నది. జన్మ ఎవెల్లప్పుడు ఒక గంధరగోళమైయున్నది. మరియు నూతన జన్మ దానికంటె ఏమియు తక్కువకాదుఅది ఒక గంధరగోళమై యున్నది; ఏడ్చుట, మొర్రపెట్టుట తుపాకీతో చంపబడుటవలెయున్నది. అన్ని విధములైన కార్యములు, నత్తిపెదవులతో మూల్గుచున్నటుగా యుంటుంది. ఒక జన్మనిచ్చుట, (తె॥తు॥దారుడు) అది ఒక గంధరగోళమై యున్నది, కాని అది జీవమును తెస్తుంది. అది ఆ మార్గములో నీవు దానిని చేయగలవు. (7)

ఒక క్రొత్త పేజీని త్రిప్పుటకాదు, కాని నిజానికి చనిపోయి, తిరిగి జన్మించుటయే. చూడండి? నీవు దేవుని సముఖములో నిలబడినపుడు, నీవు తప్పక ఎంతో దోషారోపణగా భావిస్తావు. నీవు మెథడిస్టు మార్గము గుండా వెళ్ళినా, బాప్టిస్టు మార్గము గుండా వెళ్ళినా, నీవు దేనిగుండా వెళ్ళినా దానికి లెక్కకాదు, నీవు తప్పక నీవు ఎంతో దోషిగా భావించునట్లు చేసి.. అది నిన్ను చంపివేస్తుంది. అది నిజము. అది నిన్ను చంపుతుంది. నీలోక జీవితము అక్కడే తిన్నగా చనిపోతుంది. దేవుని యొక్క సముఖములో నిన్ను నీవు ఎంతో దోషిగా ఎంచుకొని చివరకు నీ లోక జీవితము తిన్నగా అక్కడే చనిపోతుంది (లూకా 5:1-11). దేవుని యొక్క సన్నిధిలో నీవు నిలబడినపుడు, పాపము యొక్క ప్రశ్న పరిష్కరించబడింది. నీవు అలాగున్న చూసినపుడు, నీవు నిశ్చయముగా జీవిస్తావు, కారణము నీవు చనిపోయావని, తిరిగి జీవించ గలిగే ఒకే ఒక మార్గము, మొదటగా నీవు చనిపోవుటయే ఆ ప్రకారము నీవు తిరిగి జీవిస్తావు.. ఇప్పుడు, నేను దేని యొద్దకు వచ్చుచున్నానో మీరు చూడండి, మీరు చూడరా, జన్మ అనగా ఏమిటి, అదే నూతన జన్మ. మొదటగా, చనిపోవుట, తిరిగి జన్మించుట కొరకు... (యోహాను 12:20-25). నీవు ఇంకనూ లోక సంభంధమైన కార్యములను నీలో కలిగియున్నటైతే, నీవు 2) తిరిగి జన్మించలేదు. (1యోహాను 2:15), ఇంకనూ నీమీద లోక కార్యములు వ్రేలాడు చుండగా. నీవు తిరిగి జన్మించిచున్నానని ఎలా చెప్పుకొనగలవు? నీవు ఎలా దానిని చేయగలవు?

చివరి వర్తమానము (నీతీకరణము, శుద్దీకరణము, పరిశుద్ధాత్మ బాప్తిస్మము) చివరి మూడు సంఘయుగములు సంపూర్ణజన్మను రూపిస్తాయి. సరిగ్గా ఒక స్త్రీ బిడ్డను కలిగియుండ బోవునట్లుగా యున్నది. నిజానికి మొదటిగా సంభవించునది ఏమనగా నీరుబీ తరువాతది రక్తముబీ ఎ తరువాతది జీవము. వారు యేసు ను సిలువ మీద చంపినపుడు, ఆయన దేహము నుండి వచ్చిన సారము, క్రొత్త జన్మను తయారు చేస్తుంది. వారు ఆయన ప్రక్కను పొడిచినపుడు, రక్తము మరియు నీరు బయటకు వచ్చింది, మరియు “నీ చేతులలోనికి నా ఆత్మను అప్పగించుచున్నాను”. (యోహాను 19:30-34). ఆయన దేహమునుండి వచ్చినదేమనగా నీరు, రక్తము, ఆత్మ. 1యోహాను 5:6-8 నీకు దానిని గూర్చి చెపుతుంది.

పరలోకములో సాక్ష్యమిచ్చునవి మూడు; తండ్రి, వాక్యము (అదే క్రీస్తు), మరియు పరిశుద్ధాత్మ, మరియు ఈ మూడు ఒక్కటే, భూమి మీద సాక్ష్యమిచ్చునవిబీ నీరు, రక్తము, ఆత్మ, మరియు ఈ మూడు, ఒక్కటిగా సమ్మతిస్తాయి (1 యోహాను 5:7-8).

శుద్ధీయబడకుండా నీవు నీతీకరించబడలేవు. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందకుండా. నీవు శుద్ధిచేయబడలేవు. అది ఖచ్చితముగా యోహాను 17:17-19లో శిష్యులు శుద్ధిచేయబడి, దయ్యములను వెళ్ళగొట్టుటకు శక్తి ఇయ్యబడింది, మరియు ఇంకనూ కారు పరిశుద్ధాత్మను కలిగి యుండలేదు. చూడండి? నిశ్చయముగా పెంతికొస్తునొద్దకు పైకి వెళ్ళి, పరిశుద్ధాత్మ వచ్చు వరకు వారు కనిపెట్టవలసి యుండెను. అక్కడే యూదా తన రంగులను చూపించెను. చూడండి, యుదాలో ఆ ఆత్మ దాని మార్గములో నీతికరణము గుండా, శుద్ధీకరణముగు ఎలా పని చేసియున్నదో, కాని అది అంతమునకు వచ్చినప్పుడు, అతడు తన రంగును చూపించెను. అది నిజము. (8)

“దేవుని మూలముగా పుట్టిన ప్రతి వానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు. పాపము చేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయడు” (1యోహాను 3:9).

దేవుని యొక్క బీజము అనగా దేవుని వాక్యమైయున్నది. వినుట వలన విశ్వాసము కలుగును, దేవుని వాక్యము వినుట వలన (రోమా 10:17) “బలి ఆర్పణ సిద్దపర్చబడింది. అది అంతయూ సమాప్తమైనది”.

ఇప్పుడు, నీవు తప్పుచేసినట్లైతే, నీవు దాని కొరకు చెల్లించునట్లు దేవుడు చేస్తాడు. కాని నీవు చేసినట్లైతే, నీవు తప్పుయై యున్నావు, నీవు బుద్ధిపూర్వకముగా దానిని చేయవు. హెబ్రీ 10:26”, మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానమును పొందిన తరువాత, బుద్ధిపూర్వకముగా పాపము చేసినట్లైతే. కాని ఒక్కసారి నీవు జన్మించిన తరువాత, నీవు సత్యమును కలిగియున్నావు దాని యొక్క తెలివి కాదు, కాని నీవు సత్యమును అంగీకరించియున్నావు. మరియు అది యధార్ధతగా మారుతుంది. మరియు కాలముగుండా మరియు నిత్యత్వము గుండా నీవు ఒక

దేవుని యొక్క కుమారుడవై యున్నావు. (9)

నీవు చూడు? కొన్ని సార్లు మనలను పరీక్షించుటకు ఆ పరీక్షలు వస్తాయి మరియు దేవుని యొద్దకు వచ్చు ప్రతి కుమారుడు, తప్పక శిక్షించబడాలి (హెబ్రీ 12:4-5) మరియు మనము శిక్షలో పాలుపొందని యెడల, మనము దుర్భీజులైన పిల్లలము, మరియు దేవుని పిల్లలము కాదు. సోదరుడా, అక్కడ క్రైస్తవ్వమును గూర్చి ఒకటియున్నది. అది అతనికి ఒక కార్యమును చేస్తుంది. నిశ్చయముగా ఇప్పుడు, ఒకమంచి సమయమును కలిగియుండుటకు, నేను ప్రభువు పక్షమునకు రాలేదు. నేను ఇక్కడకు వచ్చిన కారణమేమనగా, నేను ఆయనను ప్రేమిస్తాను. ఆభారమును భరించుటకు నేను తప్పక ఆయనకు సహాయము చేయాలి. (10)

దైవిక స్వస్థత, ముగించబడిన కల్వరి కార్యమునందలి ఒక విశ్వాసపు కార్యమై యున్నది. అది శుద్ధమైన సువార్తలో, నేను ఎరిగినంత వరకు దానిని ఎక్కడ యుంచాలో అది అంత శుద్ధమైనది. క్రీస్తు కల్వరిలో ఎందుకొరకు చనిపోయాడో అది ఒక ముగించబడిన కార్యమైయున్నది. “మన అతిక్రమములకు అతడు గాయపర్చబడెను; ఆయన పొందిన దెబ్బల చేత మీరు స్వస్థత నొందియున్నారు.” (1 పేతురు 2:21-24; యెషయ 54:4-5). ఇప్పుడు స్వస్థత రక్షణవలె అదే ఆధారము పైలేదు. నీవు తిరిగి జన్మించినపుడు, నీవు నూతన జీవాన్ని, నూతన ఆత్మను పొందుతావు అమర్త్యమైనది. అది చనిపోదు. కాని నీవు స్వస్థపడినప్పుడు, అది సరిగ్గా దేవుని ప్రేమ యొక్క దైవిక గుణలక్షణమై యున్నది. అది నిన్ను స్వల్పకాలము తాత్కాలిక ముగా స్వస్థపర్చియున్నది. సరిగ్గా నీ ఆత్మవలె నీ శరీరము కూడా తప్పక తిరిగి జన్మించవలెను.

ఇప్పుడు, ప్రభువా, అయితే స్వస్థత అంతటిలో అతిగొప్పది! నీవు వారి భౌతిక శరీరమును కాన్సర్ నుండి స్వస్థపర్చినట్లైతే టి.బి,న్యుమోనియా, తదితరమైనవి, వారుమరలా రోగులవుతారు. సందేహములేదు. వారు ధీర్ఘకాలము జీవించినట్లైతే, కారణము ఇంకనూ వారి దేహము పాపము క్రింద, శాపము క్రింద యున్నది, కాని వారిని నిజమైన దైవిక స్వస్థత, వారి ఆత్మ యొక్క స్వస్థతను పొందనివ్వండి, అది వారిని నూతన సృష్టిగా చేస్తుంది. వారు మరణము లోనుండి జీవములోనికి

దాటియున్నారు (యోహాను 5:24), మరియు అలాగైతే మన దేహము యొక్క విమోచనకొరకు, ఈపాత గుడారములో కనిపెట్టుచున్నాము (రోమా 8:22-23) మన ఆత్మ విమోచించబడిన తరువాత, ప్రభువా, దానిని దయచేయుము. (12)

బైబిలు చెప్పినదేమనగా, "దుర్భీజుడని", పిలువబడు ఒక అక్రమ సంతానము పదితరముల వరకు యెహోవా సమాజములో ప్రవేశించలేదు, అరి నాలుగువందల సంవత్సర ములు, ఒక దుర్భిజుడైన బిడ్డ యెహోవా సమాజములో ప్రవేశింపరాదు (ద్వితీ 23:2). సంకరముచేయుట, అది ఎంత చెడ్డ కార్యము; అనగా ఒక స్త్రీ, ఒక బిడ్డను కనుటకు వేరొక పురుషునితో జీవిస్తుంది. అలాగున పుట్టిన పిల్లవాడు సంకరజాతివాడు, అతడు ఈ తండ్రి "ద్వారా కాదు కాని మరొక పురుషుని ద్వారా పుట్టాడు. చూడండి? మరియు అది దేవుని ముందు ఎంతో చెడ్డదియై యున్నది. దేవుని ముందు, ఎన్నడైనా అది ఒక జాతిగా యుండుటకు, అది పది తరములను తీసుకొన్నది.

కాని అది ఈ యుగమునకు అన్వయించబడదు. నీవు నూతన జన్మను కలిగి యున్నావు. ఆ వెనుకవారు ఒకే పుట్టుకను కలిగియున్నారు. అది నిజానికి లైంగిక సంభంధమైన జననము. ఇప్పుడు మనము క్రొత్త జన్మను కలిగియున్నాము అది ఆత్మసంభంధమైనది, అది ఎన్నుకొన్న దానిని పుట్టిస్తుంది. మరియు మనము క్రీస్తుయేసులో నూతన జీవులమైయున్నాము, దేవుని యొక్క ఆత్మద్వారా తిరిగి జన్మించియున్నాము; నూతన జీవులము. "జీవి". అను మాట గ్రీకు "భాషలోని 'ఒక నూతన సృష్టి" నుండి వస్తుంది (గలతీ 6:15), ఓ, లైంగికముగా జన్మించిన జీవివలె, ఇప్పుడు నీవు పరలోక సంభంధమైన నూతన సృష్టిగా జన్మించియున్నావు. నవీన పురుషుని యొక్క దేవుని క్రొత్త సృష్టి యైయున్నది. సహజమైన జన్మ అవసరమైనట్లుగా, ఆత్మసంబంధమైన జన్మ కూడా, సహజ సంభంధమైన జన్మవలె అసరమైనది.

ఒక యవ్వన జంట వివాహము చేసికొని ఈలాగున అంటారు, మన మొదటి చిన్న కుమారునికి, మనము యోహాను అని పేరు పెట్టబోవుచున్నాము. అతడు ఎన్నడూ పుట్టక పోయినప్పటికి, యోహాను ఎన్నడూ ఇక్కడలేదు. అంతమట్టుకే.

అదే కార్యము...అది ఎంత కోరి గొప్ప దైయున్నదో అని, పరలోకమును గూర్చి నీవు ఎన్నో ఊహాతీతమైన ఆలోచనలను గా నిర్మించుకొంటావు. అయినను నీవు తిరిగి జన్మించక పోయినట్లైతే, నీవు అక్కడ యుండవు, అంతే, అటే చూడు అది తప్పక ఆ విధానములో యుండ వలసియున్నది. కారణము అది తప్పక ఒక జన్మగా యుండవలసియున్నది. దేవుడు తన సమస్త చట్టములను స్థిరపర్చియున్నాడు, మరియు సమస్తమూ ఆయన చట్టముల ప్రకారము పనిచేస్తుంది చూడండి? (13)

మనము ఒక సింధూరవృక్షమును బయట కలిగియున్నాము. ప్రతి సంవత్సరము, చలికాలమంతటి గుండా, ఒక రీతిగా అది తన ఆకులను కలిగి యుంటుంది. ఆకురాలు కాలములో అక్కడ దాని పాత ఆకులు చెట్టుమీద వుంటె నీవు వాటిని లాగవలసిన పనిలేదు. సరిగ్గా క్రొత్త ఆకులు పైకి రానివ్వండి. పాత ఆకులు రాలిపోతాయి. ఒక మనిషి నిజముగా "తిరిగి జన్మించినప్పుడు, ఒక స్త్రీ గాని, పురుషుడుగాని, పాత జీవితము వాడిపోతుంది. క్రొత్త జీవము లోనికి వచ్చి దాని స్థానమును తీసుకొంటుంది. సరిగ్గా వారిని దేవునితో తిన్నగా వెళ్ళనివ్వండి, తరువాత నీవు గమనించలేవు. వారి ఫలములను బట్టి మీరు వారిని తెలుసుకొందురు (మత్తయి 7:15-20). (14)

ఇప్పుడు నీవు ఆయనవాడవు, ఓ, ఆయన మనవాడై యున్నందున ఆయన మనకొరకు కొనుగోలు చేసిన సమస్తమునకు మనము హక్కును కల్గియున్నాము. బైబిలులో యున్న ప్రతి వాగ్దానము నీదైయున్నది. బైబిలు లోయున్న ప్రతి వాగ్దానము నీరే. అనవాలు నీమీద యున్నప్పుడు ఎ మరియు దేవుడు నిన్ను ముద్రించియున్నప్పుడు అది నీకు చెందియున్నది (ఎఫెసీ 1:13-147) "ఇప్పుడు మనలను మనము ఒక్క నిమిషము పరీక్షించుకొనవలసియున్నది. దేవుడు నీకు నిజమైన పరిశుద్ధాత్మ బాప్తిస్మమును ఇచ్చినపుడు, అప్పుడు యేసు క్రీస్తు యొక్క జీవము నీలోనే యున్నది". (గలతీ 2:19-20), ఇప్పుడు అది నిజము. అది నిజమైయున్నదని ప్రతి ఒక్క వేధాంత పండితుడు ఒప్పుకొన వలసియున్నది. అవునండి, అది నూతన జన్మమై యున్నది. దేవుడు దానిని చేసియున్న కారణమున, నీకై నీవు గా మంచివాడవు కాదని నీవు ఎరిగియున్నావు (రోమా 3:8-12, 7:18), మరియు దేవుడు ఏమిచేశాడు.

నీవు అంగీకరించావు, అప్పుడు పరిశుద్ధాత్మ ద్వారా, దేవుడు నిన్ను ఆయన రాజ్యములోని ముద్రించియున్నాడు (ఎఫెసీ 4:30), బైబిలులో యేసు వాగ్దానము చేసి కొనుగోలు చేసిన సమస్తమూ నీదై యున్నది. అది నీ యొక్క సొత్తుయై యున్నది. ఏలయనగా దానికి వెల చెల్లించబడింది. ఆమెన్. జీవము నాదైయున్నది; ఆయన దాని కొరకు వెలచెల్లించబడింది (యోహాను 5:24). జీవము నీదైయున్నది; దానికొరకు వెల చెల్లించాడు (1కొరింథీ. 3:21-22). స్వస్థత నాదైయున్నది. ఆయన దాని కొరకు వెలచెల్లించాడు (1 పేతురు 2:24). స్వస్థత నీదై యున్నది. ఆయన దాని కొరకు వెల చెల్లించాడు. పరలోకము నాదై యున్నది; ఆయన దాని కొరకు వెల చెల్లించాడు, ఆయన వెలను చెల్లించియున్నాడు. ఆయన కొనుగోలు చేసిన సమస్తమూ, ఆనవాలు పట్టుకొని యున్నమనిషికి చెందియున్నది. (15)

ఇది సంఘమునకు నా వర్తమానమైయున్నది. నీవు దేవుని వాక్యములో మరియు దేవుని వాక్యముతో నిలబడుతున్నట్లైతే ప్రతి ఆమెన్, ప్రతి పొల్లు, ప్రతి తలకట్టుతో నిలబడియున్నావు. తె॥త॥ దారుడు. నీవు ఎక్కడ నిలబడియున్నావు? ఆ తొక్కల నుండి బయటకు దూరముగా లాగుకొనమని, నేను మీకు చెప్పుటకు ప్రయత్నించు చున్నాను. మరియు బయట గోధుమలో నిలబడండి, అక్కడ నీవు కుమారుని ముందు పండుతావు. కలిసి వచ్చుటను నేను వినుచున్నాను. నీవు సంపూర్ణుడివిగా, మొదటి స్థానములో ఎన్నడు పాపము చేయని వాడవువలె నీతిమంతుడిగా తీర్చబడియున్నావు (రోమా 8:30) హల్లెలూయ.

కృతజ్ఞతలు చెల్లించుటను గూర్చి మాట్లాడండి! నేను ఎంతో మంచి అనుభూతిని కలిగి యున్నాను. నేను ఎరిగియున్న దేనికంటెను నేను ఎంతో ఎక్కువగా దానికి కృతజ్ఞుడనై యున్నాను.

నీవు దేవుని కుమారుని యొక్క శుద్దమైన, సద్గుణముగల, పాపములేని వధువువైయున్నావు. దేవుని యొక్క ఆత్మద్వారా జన్మించిన ప్రతి స్త్రీ మరియు పురుషుడు, యేసుక్రీస్తు యొక్క రక్తములో కడుగబడిన వారు, ప్రతి దేవుని మాటను నమ్మువారు, మొదటి స్థానములోనే ఎన్నడూ వారు పాపము చేయని వారుగా

నిలబడి యున్నారు. నీవు పరిపూర్ణుడ వైయున్నావు. యేసుక్రీస్తు యొక్క రక్తము! (16)

నా సహజమైన జన్మను గూర్చి, సహజమైన జన్మను గూర్చి మాట్లాడితే. నా సహజమైన జన్మను గూర్చి అక్కడ ఎన్నో విషయములు నేను గొప్పలు చెప్పనివి యున్నాయి. నేను మీకు చెపుతాను, నేను గొప్పలు చెప్పేవి ఏమీలేవు. నాతల్లి ఒక పాపి, ఆరంభము నుండి; నా తండ్రి ఒక పాపి, మరియు వారు గొంతులు కోసే గుంపు నుండి, తుపాకులతో జగడము ఆడేవారినుండి వచ్చారు, మరియు వారిలో అనేకులు వారి యొక్క బూట్సుతోనే చనిపోయారు, త్రాగుబోతులు మరియు దొంగసారాయిని విక్రయించేవారు, వారు కెంటక్కి వాసులైయుండి సమస్తము చేసినవారైయున్నారు. నా తల్లి సగము ఇండియన్ జాతి స్త్రీ (అమెరికాలోని ఇండియను తెగవారు, తె॥త॥ దారుడు).

కాబట్టి నేను గొప్పలు చెప్పుటకు ఏమీలేవు. నా యొక్క కుటుంబ వృక్షము మీద నేను ఏ గొప్పలు చెప్పలేను. కాని, దేవునికి మహిమ, అక్కడ నేను గొప్పలు చెప్పేది ఒకటి యున్నది. అదే నా రెండవ జన్మ, అది యేసుక్రీస్తు నుండి వచ్చియున్నది. ఆయన నా రక్షకుడు. ఆయన నా విమోచకుడు. ఆయన నా కొరకు చేసిన సమస్తమును బట్టి నేను గొప్పలు చెప్పగలను, ఏలయనగా ఇప్పుడు నేను ఆయన కుమారుడిగా మారాను, నేను ఇక ఎంత మాత్రము నార్లెన్హాం కుమారుడము కాదు. నేను యేసుక్రీస్తు యొక్క కుమారుడను. అది నిజము. ఇప్పుడు నానూతన జన్మను గూర్చి నేను గొప్పలు చెప్పగలను. నా మొదటి జన్మను గూర్చి నేను గొప్పలు చెప్పలేను. అక్కడ ఏదియు లేదు. నేను దానిని గూర్చి సిగ్గుపడు చున్నాను. అయితే నాయొక్క రెండవ జన్మను గూర్చి నేను ( సిగ్గుపడుటలేదు. లేదు. లేదు. ఆయన దానిని ఎలాచేశాడు? "వాక్యజలముల ద్వారా కడుగుట ద్వారా". అది నిజము. (17)

Reference:

[1] "Questions & Answers (64-0830E), COD pg. 1156, 1149
2] "Who is This Melchisedec" (65-0221E), par.88
[ [3] "Souls That Are In Prison Now (63-1110M), par. 36,44,47
[4] "Unbelief Does Not Hinder God" (62-0128M), par. E35
[5] "Christ Is The Mystery Of God Revealed" (63-0728), par. 234
[6] "You Must Be Born Again" (61-1231M), par. 64, 207,69-70
[7]"Palmerworm, Locust, Cankerworm, Caterpillar" (59-0823), par. 229-230
[8] "The Third Seal" (63-0320), Pg.251 584-585
[9] "Hebrews Chapter 6 Part 3" (57-0915M), pg.
[10]" Redemption By Judgemt" (54-1114), par. E48
[11] "Hear Ye Him" (58-0301E), par. E17
[12] "The God Of This Evil Age" (65-0221E), par. 88.
[13]" The Ten Virgins" (60-1211M), par. 41-43
[14] "I Am The Resurrection And The Life" (52-0810A), par. E44
[15] "The Token" (63-1128E), par. 153
[16] "The Invisible Union Of The Bride Of Christ (65-1125), par. 263-265.
[17] "Power of Transformation" (65-1031M), par. 307-308

Spiritual Building - Stone No. 132A from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine".pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via)
Mylavaram Krishna Dist, A.P.,Pin -521 230.

Cell : 8919519207 email : dkattupalli@gmail.com